# క్షేమంగా ఉండాలని!

-మేడేపల్లి రంగవల్లి

అర్థరాత్రి పన్నెండు గంటలకు ఇంటికొచ్చి స్నానం చేసి లుంగీ చుట్టుకుని తువ్వాలుతో వీపు తుడుచుకుంటూ ఫ్రెష్‌గా వస్తూన్న భర్తను చూసి నిట్టూర్చుతూ.

"ఊ టైం పన్నెండుంపావైంది" అంది అన్నపూర్ణ.

"అవును తెలుసు అయితే ఏంటీ" అన్నాడు చాలా సాధారణంగా శివానంద్.

"ఏదో తొమ్మిది గంటలపుడు భోజనానికొచ్చినట్లు ఎలా వచ్చారో! ప్రపంచం సహం నిద్రలో ఉందిపుడు" కంచంలో అన్నం వడ్డిస్తూ అంది వ్యంగ్యంగా.

"ఆ ప్రపంచం వేరు, నా ప్రపంచం వేరు. నీకు కష్టమైతే తలుపు తీసి వెళ్లి పడుకోకపోయావా నేనే వడ్డించుకుందును కదా!" సౌమ్యంగా అంటూ చారు పోసుకున్నాడు.

"మీరు చెప్పలేదనే. చెప్పారుగా ఇహ అలాగే" అంటూ విసవిసా బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయింది అన్నపూర్ణ.

శివానంద్ నవ్వుకుని అన్నం తినేసి కంచం సింకులో పడేసి చేతులు కడుక్కుని బెడ్‌రూమ్‌లోకి వెళ్లాడు.

అన్నపూర్ణ అటు తిరిగి పడుకుంది. శివానంద్ చప్పుడు చెయ్యకుండా వెళ్లి పక్కన పడుకుని దుప్పటి మీదకు లాక్కున్నాడు.

అప్పుడిటు తిరిగింది అన్నపూర్ణ.

అతని గుండెపై చెయ్యేసి రాస్తూ...

"మీకు ఏమైందో తెలీదు. ఎపుడూ ఆరింటికే వచ్చే వారు. మా అందరితో సరదాగా గడిపేవారు. పిల్లల చదువులు పట్టించుకునే వారు. ఇంచుమించు రెండేళ్లయ్యింది తొమ్మిదికి ఇల్లొదులుతున్నారు. అర్థరాత్రి ఇంటికి వస్తున్నారు. పిల్లలు నా మాట వినడం లేదు. అస్తమానూ టీవీ దగ్గరే కూర్చుంటున్నారు. పెందరాళే రమ్మంటే విసుక్కుంటున్నారు. ఎందుకు చెప్పండి ఏమైంది మీకు? వాళ్లకు చెప్పలేక చస్తున్నాను. నావల్ల కాదు. మీరే ఏదైనా వాళ్లకు చెప్పుకోండి" అని చెప్తూ మీదకు రాబోయింది.

శివానంద్ ఆమె భుజం పట్టి వెనక్కు నెడుతూ...

"చూడూ ఈ విషయాన్ని నువ్వు భోజనం దగ్గరే చెప్తే బాగుంటుంది. ఈ సమయంలో ఈ విధంగా చెప్పడం నాకు నచ్చలేదు. నా బాధ్యతలేవో నాకు తెలుసు. నీ చేత చెప్పించుకునే ఖర్మేం వద్దు నాకు. నేనేమన్నా తాగి తూలుతూ వస్తున్నానా. పేకాట్లూ జూదాలూ ఆడి డబ్బు తగలేస్తూన్నానా? మీ అందరి క్షేమం కోసమే నేనేం చేసినానూ. పిల్లలకు రేపు చెప్తాను. నువ్వు పడుకో" అనేసి ఇటు తిరిగి పడుకున్నాడు.

అన్నపూర్ణ కన్నీళ్లతో అటు తిరిగింది. రాత్రయితే ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా కౌగిట్లోకి తీసుకునే ఈయన మల్లెపూలూ, తెల్లచీరా చేతి స్పర్శా వేటికీ స్పందించడం లేదేమిటీ ఏమైందీయనకీ అని ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకుంది.

తెల్లారింది. అన్నపూర్ణ లేచి హాల్లోకి వచ్చేసరికీ పిల్లలిద్దర్నీ చెరో వైపూ కూచోపెట్టుకుని వాళ్ల భుజాలు తడ్తూ ఏదో చెప్తున్నాడు శివానంద్.

కేరియర్ కట్టిచ్చేలోపే ఏదో ఫోన్ రావడంతో శివానంద్ స్నానం చేసి స్కూటర్ తీసుకుని వెళ్లిపోయాడు. అప్రయత్నంగా అన్నపూర్ణ వాచీ కేసి చూసింది. ఎనిమిదింపావైంది. ఇంత తొందరగా వెళ్లిపోయారేంటీ అనుకుంటూ తలుపేసుకొచ్చి కేరియర్ డైనింగ్ టేబిల్ మీద పెట్టి వచ్చి సోఫాలో కూచుని టీవీ ఆన్ చేసింది. ఏదీ రాలేదు. "కనెక్షన్ సరిగా లేదు కాబోలు" అనుకుంటూ వెళ్లి టీవీ వెనక్కు చెయ్యి పెడితే వైర్ తగల్లేదు.

"సందీప్, సవితా కేబుల్ వాళ్లొచ్చి కనెక్షన్ కట్ చేసేరేమిటీ మీకేమన్నా తెలుసా" అంటూ అడిగింది.

"లేదమ్మా ప్రొద్దున్న నాన్నగారే కట్ చేశారు. అన్నయ్యకు ఇంటర్ నాకు టెన్త్ పరీక్షలుకదా! పబ్లిక్! అందుకని టీవీ చూడకుండా ఉండడానికి ఆ ఏర్పాటు చేశారు" అంది సవిత.

"అంతే కాదమ్మా ఇవిగో ఈ రెండొందలూ నా చేతిలో పెట్టి నిన్నూ మమ్మల్నీ సినిమా కెళ్లి హోటల్లో భోంచేసి రమ్మన్నారు. రేపట్నుంచీ బాగా కష్టపడి చదవాలని ఆర్డరేశారు" అంటూ నాలుగు ఏభై నోట్లు అన్నపూర్ణ చేతిలో పెట్టాడు సందీప్. మూడు ఏభై నోట్లు తిరిగిచ్చేస్తూ.

"ఊ రెండు వందలు. ఈ మహానగరంలో సినిమా చూసి భోంచేసి రావడానికి ఇవేమూలకొస్తాయి. నేను రాను గానీ ఈ ఏభై నాకివ్వండి ఇంట్లో నూనె నిండుకుంది. ఈ నూటేభై పెట్టి మీ ఇద్దరే వెళ్లి రండి. నే ఇంట్లో ఉంటాను. మళ్లీ మీ నాన్న వచ్చేటప్పటికీ వండాలి కదా! నా బ్రతుక్కి తోడు సినిమా ఒకటీ" అంటూ ఆ ఏభై నోటు తీసుకొని ఎదురుగా ఉన్న కిరాణా షాపు నుంచీ అరకేజీ రిఫైండ్ ఆయిల్ కొనుక్కుని వచ్చింది అన్నపూర్ణ.

పిల్లలిద్దరూ కాలేజీకీ, స్కూల్‌కీ వెళ్లిపోయాకా పనేం లేక సోఫాలో కూర్చున్న అన్నపూర్ణకు ఆలోచనలు ముసురుకున్నాయి. 'ఏవిటీయనా ఇలా ప్రవర్తిస్తున్నారు. రెండేళ్ల క్రిందట వరకూ బాగానే ఉన్నారు. జీతంలో ఇంటికిచ్చేదీ తగ్గించారు. చదివే తీరిక లేదని పేపరు మాన్పించేశారు. పాలు అరలీటరు తగ్గించారు. పోర్టికోలో బైట పెరట్లో లైట్లేస్తే ఆర్పేస్తున్నారు. మోటారు ఒకసారే వెయ్యాలని ఆర్డరేశారు. సినిమాలకీ, షికార్లకీ బంద్ చేశారు. అన్నిటికన్నా ముఖ్యంగా బెడ్రూంలోకి అడుగుపెడ్తూనే ఊపిరాడనీయకుండా చుట్టేసి అలసిసొలసి వచ్చే నాకు నీ కౌగిలే సేద తీరుస్తుందంటూ వదలని ఈయన నా గాలి తగిలితేనే పెడముఖం పెడ్తున్నారు. ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఇలా రకరకాలుగా ఆలోచిస్తూ కూర్చుంది.

ఇంకా ఆలోచనల నుంచీ తేరుకోకముందే ఫోన్ మోగింది. వెళ్లి తీసింది.

"హలో"

"హలో అత్తా నేను నరేష్‌ని. మా అమ్మకు బాగు లేదు. గుప్తా నర్సింగ్ హోంలో చేర్పాము. మామయ్యకు చెప్పండి" అంటూ అవతల వ్యక్తి హడావుడిగా ఫోన్ పెట్టేశాడు.

టైం చూసింది అన్నపూర్ణ. మూడున్నరైంది! శివానంద్ కోసం ఆఫీసుకు ఫోన్ చేసింది.

అన్నపూర్ణ పదిన్నరపుడు తలుపు చప్పుడైతే వెళ్లి తీసింది. పిల్లలు! "మీరా మీరసలు సినిమాకి వెళ్లారనే సంగతే మర్చిపోయాను. మీనాన్న వచ్చారనుకున్నాను" అంటూ మళ్లీ తలుపేసి వచ్చి నవల పట్టుక్కూర్చుంది. పిల్లలు ఎవరి గదుల్లోకి వాళ్లు వెళ్లిపోయారు. ఎప్పుడు నిద్రపోయిందో తెలీదు గానీ తలుపు చప్పుడైతే లేచి వాచీ కేసి చూసింది. పావుతక్కువ పన్నెండైంది. నిట్టూర్చుతూ వెళ్లి తలుపు తీసి పక్కన నుంచుంది. శివానంద్ వచ్చి

స్కూటరు పార్క్ చేసి, దండెంమీద తువ్వాలు లాక్కొని బాత్రూమ్‌కి వెళ్లిబోతుంటే చటుక్కున తలుపేసి వచ్చి బాత్రూమ్‌కి అడ్డంగా నిలబడి

"మూడు గంటలవుడు పర్మిషన్ పెట్టి వెళ్లారుట. ఎక్కడకు వెళ్లారు'' ఉక్రోషంగా అడిగింది.

"అదా ఆఫీసు పని మీద వెళ్లాను. అయినా ఎందుకు చేశావు'' ఆమె పక్కనుంచీ లోపలకెళ్తూ అన్నాడు.

"ఆఫీసు పనైతే ఫీల్డ్ వర్క్ అంటారు కదా. పర్మిషన్ అని ఎందుకు చెప్తారు?'' అంది ఆరా తీస్తున్నట్లుగా.

"అమ్మో పార్ప్‌గానే పని చేస్తుందే బుర్ర ఈ వయసులో కూడా'' అన్నాడు ముఖానికి సబ్బు పట్టించుకుంటూ.

"చావుకాలానికైనా తెలివితేటలు రావద్దా'' అంది చివుక్కున.

"అంతమాట లెందుగ్గాని ఆఫీసుకెందుకు చేశావు'' ముఖం తుడుచుకుంటూ బైటకు వస్తూ అన్నాడు.

"మీ అక్కయ్యకు సీరియస్‌గా ఉందట. మూడు గంటలప్పుడు మీ మేనల్లుడు ఫోన్ చేశాడు. ఆ విషయం చెప్దామని ఫోన్ చేశాను. లేకుంటే నాకేం అవసరం'' పెడసరంగా అంది కంచాలు టేబిల్ మీద పెడ్తూ.

"అలాగా మరిలా మెల్లగా చెప్తావేం ఉండు ఎలా ఉందో ఫోన్ చేసి కనుక్కుంటా'' అంటూ హాల్లోకి వెళ్లి ఫోన్ చేసి మాట్లాడి డైనింగ్ టేబిల్ వద్దకు వచ్చాడు.

అన్నపూర్ణ ఇంకా ముభావంగానే ఉండి అన్నం వడ్డించడం చూసి నవ్వుకుంటూ.

"ఏం లేదు. విపరీతంగా ఆయాసం వచ్చిందట. హాస్పిటల్‌కి తీసుకెళ్తే ఆక్సిజన్ పెట్టారట. ఇపుడు బాగానే ఉందంటలే'' అని కంచం ముందుకు లాక్కుని అన్నం కలిపి తినబోతూ అన్నపూర్ణ కూడా అన్నం కలుపుతుండడం చూసి.

"అదేమిటీ నువ్వీరోజు తినలేదా? నీకు చెప్పాను కదా పనుల వత్తిడిలో రాలేకపోతున్నానని. ఇలా నా కోసం సెంటిమెంటల్ ఫూల్‌గా కూచోవద్దనీ పెందరాళే తినేయమనీ'' అన్నాడు ఆశ్చర్యంగా.

పాతరోజులు గుర్తు చేసుకోండి. అందరూ బాగానే ఉన్నారు. ఎటొచ్చీ నేనే. ఆ కేబుల్ కనెక్షన్ కూడా తీసేశారు. నా కాలక్షేపం అదే కదా!'' ఉక్రోషంగా కన్నీళ్లతో అంది.

"పిల్లలు టీవీ చూస్తూ చదువెగ్గొడుతున్నారని నీవేగా అన్నావు. ఈ వయసులో నీకూ నాకూ కాలక్షేపాల కంటే వాళ్ల చదువే ముఖ్యం. వాళ్ల చదువు బాగుండాలంటే ఆ కనెక్షన్ ఉండకూడదు. అందుకే తీసేశాను. నీ కాలక్షేపానికి మొబైల్ లైబ్రరీకి పాతిక రూపాయలు కడితే వీక్లీలూ, మంత్లీలూ తెచ్చి పడేస్తాడు చదువుకో'' అన్నాడు అన్నం వడ్డించుకుంటూ.

"నాకు తినాలని లేదు. మీరు తిని అలా వదిలెయ్యండి. నేను రేపు క్లీన్ చేస్తాను'' అని చెయ్యి కడిగేస్కుని బెడ్రూమ్‌లోకి వెళ్లిపోయింది.

శివానంద్ కూడా తినాలన్పించక చెంయ్యి



కడిగి ప్లేట్లు సింక్‌లో పడేసి టేబిల్ క్లీన్ చేసి వెళ్లి బెడ్రూమ్‌లో బెడ్ మీద చూస్తే అన్నపూర్ణ లేదు. గదంతా పరికిస్తే ఓ మూల చాపమీద దిండేస్కుని పడుకుని కన్పించింది. శివానంద్ తలుపేసి వచ్చి ఆమె పక్కగా కూర్చుని.

"పూర్ణా లే. ఇదేంటి ఇక్కడా!? లే బెడ్ మీద పడుకో'' అన్నాడు.

అన్నపూర్ణ కదలకపోయే సరికి భుజం మీద చెయ్యేసి కుదిపి'' లే పూర్ణా ఏంటీ మొండితనం పద బెడ్ మీద పడుకో'' అన్నాడు.

"మీరు పడుకోండి అక్కడ నే పడుకుంటే మీ ప్రైవసీ దెబ్బతింటుంది మీరెళ్లండి'' అంటూ చెయ్యి విదిలించి కొట్టింది.

"అరే ఏంటి రా నీకూ పిల్లలుకూ ఏనాటికీ నేను ద్రోహం చెయ్యను. నన్ను నమ్ము. ఇక ఈ విష



## ఇషా వేదాంతం

కొంతమంది దర్శకులకి కొంతమంది తారలంటే భలే ఇష్టం. దర్శకులు వారితో సినిమా తీయడానికి ఎన్ని కష్టాలైనా పడతారు. ఊర్మిళ, అంత్రామాలి తరువాత రాంగోపాల్ వర్మ బాగా ఇష్టపడే హీరోయిన్ ఇషా కొప్పికర్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. 'నీవు కాకుండా మిగిలిన వారిని హీరోయిన్స్‌గా తీసుకుంటే నీవెందుకు బాధపడతావు?' అని ఇషానడిగితే 'నేనేమీ ఆయన్ని పెళ్లిచేసుకోలేదు. ఆయన ఎవరిని హీరోయిన్‌గా తీసుకోవాలనేది ఆయన ఇష్టం. ఆయనంటే నాకెంతో అభిమానం. ఆయన చిత్రాల్లో నన్ను సెలెక్ట్ చేసుకోవడానికి ఎన్నో కారణాలుండవచ్చు. కొన్ని పాత్రలకి నేను సరిపోకపోవచ్చు. అంతమాత్రాన నేను బాధపడి ప్రయోజనంలేదు' అంటోంది. ఈ వేదాంతధోరణి ఆమెకి శ్రీరామరక్ష అంటున్నారంతా.

యంలో రెట్టించకు రా, లే నువ్వు బెడ్‌మీద పడుకో'' అంటూ భుజం పట్టుకు లేపాడు. అపుడు దిండు పట్టుకుని వెళ్లి బెడ్‌మీద పడుకుంది. శివానంద్ వెళ్లి ఆమె పక్కన పడుకున్నాడు.

అతని భుజం ఆమె భుజానికి తగిలి ఆమె అతని వైపు తిరిగింది. శివానంద్ పైకప్పుకేసి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

"ఏంటండీ ఆలోచిస్తున్నారు'' అంటూ అతనికి దగ్గరగా జరిగింది. అలా జరిగినపుడు ఆమె వక్షస్థలం వెచ్చగా, మెత్తగా శివానంద్‌కి ఒత్తుకుంది. దాంతో శివానంద్ ఊపిరి బిగబట్టి "ఏంలేదు నిన్నూ పిల్లల్నూ గురించీ కాక ఇంకేం ఆలోచిస్తానూ'' అంటూ దాదాపు తనమీదకు జరుగుతోన్న ఆమెను వెనక్కు నొక్కి పట్టాడు. అతను స్పందించేడనుకుని తను వెనక్కు జరిగి అతని వీపు చుట్టూ చేతులేసి దగ్గరకు లాక్కోబోయింది.

"పూర్ణా ప్లీజ్. నన్ను అర్థం చేసుకో. నాకా మూడ్ లేదు. నన్ను రెచ్చగొట్టి ప్రయోజనం లేదు. అయినా మనమేమైనా వయసులో ఉన్నామా. అడపా దడపా సుఖించడానికి నీకు ముప్పై ఎనిమిది. నాకు నలభై నాలుగు. ఈ వయసులో తలుపులు బిడాయించుకుని ఇలా ప్రవర్తిస్తే పిల్లల దగ్గర బాగోదు. "నువ్వు పడుకో'' అంటూ హాల్లోకెళ్లి సోఫామీద పడుకుండిపోయాడు.

అభిమానం దెబ్బతిన్నదాన్లా అచేతనమై ఉండిపోయింది అన్నపూర్ణ. 'ఇన్నాళ్లూ దీనికి వయసుతో నిమిత్తం లేదనేవాడు. అలసిన తన శరీరానికిదే మందనే వాడు. ఇది లేకపోతే ఉండలేననే వాడు. ఇపుడేంటీ ఇలా? అని కళ్లనీళ్లు పెట్టుకుంటూ నిద్రపోయింది.

మర్నాడు ఏమీ మాట్లాడకుండా పనులు చేసుకుంటూ పోయింది. సాయంత్రం పనులన్నీ చేసుకుంటుంటే ఫోన్ రింగైంది. ఫోన్ తీసి 'హలో' అంది.

అవతల్నుంచి 'హలో' అని ఆడ గొంతు.

"నేను శశినండీ శివానంద్‌గారున్నారా''

"లేరు. ఇప్పుడే రారు. రాత్రి పదకొండవ్వచ్చు. మీరెవరూ'' అని అడిగింది. అవతల ఫోన్ కట్ అయింది. "ఎవరీ శశీ ఆయన ఆఫీసులో అందరూ మగవారే కదా టైపిస్టా స్టెనోనా ఎవరీమె' ఇలా పలు పలు విధాలుగా ఆలోచిస్తూ వంట ముగించి పిల్లలకు పెట్టి తను అతని కోసంఎదురుచూస్తూ కూర్చుంది.

పదిన్నరకే వచ్చాడు శివానంద్.

"ఇవాళ పెందరాళే వచ్చారే. వ్యవహారాలు త్వరగా తెమిలిపోయినట్లున్నాయి'' అంది వ్యంగ్యంగా.

"ఇదిగో పూర్ణా అపార్థం వద్దన్నాను. ఇక రెట్టించకు'' చికాగ్గా అన్నాడు తలుపేస్తూ.

"ఎవరో శశి అంట ఏడున్నరికి ఫోన్ చేసింది. ఎందుకని అడిగేలోపే పెట్టేసింది. ఎవరావిడా?''ఆరాగా అడిగింది.

"ఆవిడ ఇంటికెందుకు చేసింది చెప్మా'' అంటూ హడావుడిగా వెళ్లి ఫోన్ తీసి ఏదో నెంబర్ డయల్ చేసి

"హలో...నేనే... ఇందాకా ఫోన్ చేశారుట. రేపొస్తాను. పని ఒత్తిడి వలన రాలేకపోయాను. ఉంటాను. గుర్తు చేసినందుకు థాంక్స్'' అంటూ మాట్లాడి ఫోన్ పెట్టేశాడు. అన్నపూర్ణ కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది. తరచూ భర్త అక్కడికెళ్తున్నట్లూ అవగాహనైంది. ఎంత తెలివిగా గౌరవంగా టెలిగ్రాఫిక్ లాంగ్వేజీలో మాట్లాడ్తే మాత్రం తను అర్థం చేస్కోలేదా? ఇలా ఆలోచిస్తూ.

అలా సోఫాలో కూర్చుండిపోయిన భర్తను "ఇక భోజనానికి లేవండి'' అని పిలిచింది.

శివానంద్ కామ్‌గా భోజనం ముగించి వెళ్లి పడుకున్నాడు.

"ఫస్టెళ్లి నాలుగు రోజులైంది. పాలవాడూ, వెచ్చాలవాడూ పనిమనిషీ డబ్బు అడుగుతున్నారు. పనిమనిషి ఈ నెల నుంచీ ఏభై పెంచమంటూంది. రెండొందలు ఎక్కువ ఇవ్వండి. సరిపోవడం లేదు ఇచ్చేవి'' అంది.

"పాలవాడికీ వెచ్చాలవాడికీ ఎంతైందో చెప్పు ఇస్తాను. పనిమనిషికీ నెల జీతం ఇచ్చి మాన్పించేయ్. ఇంట్లోనే ఉంటావు ఆ మాత్రం పని చేస్తే ఒంటికి మంచిది అని అటు తిరిగి పడుకున్నాడు. అవాక్కైంది అన్నపూర్ణ.


"చూడూ నిష్ఠూరమైనా కష్టమైనా ఇది తప్పదు అట్టే విసిగించకు'' అంటూ పడుకున్నాడు.

తెల్లారి ఆఫీసుకి వెళ్తుంటే పిల్లలు పాకెట్‌మనీ అడిగారు. "చూడండీ మీకేం కావాలో లిస్ట్ రాసివ్వండి. అంతేగానీ అడ్డమైన చిరుతిళ్లూ తినడానికి డబ్బు తగలెయ్యకండి. ఆకలేస్తే అమ్మకి చెప్పి టిఫిన్నో, స్నాక్సో తయారు చేయించుకుని తినండి. అంతేగానీ డబ్బు తగలెట్టొద్దు అందుకే పాకెట్ మనీ మరి లేదు మీకు'' అని తిట్టేసి వెళ్లిపోయాడు కేరియర్ తీసుకుని.

"చూడమ్మా నాన్నగారూ'' అంటూ అమ్మని పట్టి కుదుపుతూ చెప్పింది సవిత.

"రోలొచ్చి మద్దెలతో మొరపెట్టుకుందని నాకెందుకర్రా చెప్తారు? నా చేతిక్కూడా పైసా ఇవ్వన్నారు. అన్నీ ఆయనే చూసుకుంటారుట. పనిమనిషిని కూడా మాన్పించారు. నేనెవరికి చెప్పుకోవాలి'' అని వంటింట్లోకి వెళ్లిపోయింది అన్నపూర్ణ.

★★★



కాలం గడుస్తోంది. పిల్లలిద్దరూ ఫస్ట్ క్లాసుల్లో పాసై ఇంటర్లో సవితా, డిగ్రీలో సందీప్ జాయిన య్యారు. సంవత్సరం గడిచింది. శివానంద్ ఇంట్లో పరిస్థితుల్ని ఇంకా టైట్ చేసేశాడు. పొద్దున్న ఎనిమి దికే వెళ్లిపోతున్నాడు రాత్రి పన్నెండింటికి వస్తాడు.

అన్నపూర్ణ దాదాపు అతనితో మాట్లాడ్డం మానే సింది. ఆ శశి అన్నావిడకీ శివానంద్‌కీ ఏదో సంబంధం ఉందని రూఢీ చేసుకుంది. అక్కడ పబ్బం గడుస్తోంది కనుకనే నా ముఖం చూడడం లేదు అనుకుని ఓ రోజు నిలదీసింది.

"అన్నీ సహించాను. సౌకర్యాలన్నీ కట్టేసి కష్టప డమంటే పడ్డాను. భరించాను. ఒంటి కష్టం ఎంతైనా ఓర్చుతాను. మనసుకీ నా జీవితానికీ కష్టం కలిగితే సహించను. భరించను. నాకేం తక్కువైందని దాన్ని వెతుక్కున్నారు?'' ఈసడింపుగా అంది.

"నోర్ముయ్ శశిరేఖని ఒక్క మాటన్నా సహిం చను. ఆమె చాలా ఉత్తమురాలు. నీకిపుడు అర్థం కాదు. అర్థమైన నాడు నువ్వే బాధ పడ్తావు. నీకు చెప్పాను కదా నీకూ పిల్లలకూ ద్రోహం చెయ్యననీ. ఎందుకు ఇలా నన్ను రెచ్చగొట్టి శాంతి లేకుండా చేస్తావు'' అన్నాడు గట్టిగా కేకలేస్తూ.

ఆ కేకలకి భయపడి అన్నపూర్ణ ఊరుకుంది. పిల్లలు వింటే బాగుండదని ఈ వయసులో వారి ఎదుట ఈ అల్లరి ఏ పరిణామాలకి దారి తీస్తుందో అని ఊరుకుండిపోయింది. ఏమీ చేయలేక నిస్సహా యంగా గుడ్లనీరు కుక్కుకుంటూ వెళ్లిపోయింది.

★★★

మూడేళ్లు గడిచాయి. సందీప్ డిగ్రీ అయి కంప్యూటర్స్ చేస్తూ కాంపిటీటివ్ టెస్ట్‌లకు ప్రిపేరవు తున్నాడు. సవిత డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉంది. శివానంద్ ఏమీ మారలేదు. "శశి వాళ్లింటికి వెళ్తున్నా'' అని చెప్పి మరీ వెళ్తున్నాడు. ఇంటి ఖర్చులు పిల్లల ఫీజులు తనే చూస్తున్నాడు. కానీ అందరికీ మానసికంగా దూరమయ్యాడు.

ఇలా ఉండగా ఒకనాడు హఠాత్తుగా ఐదు గంట లకే ఇంటికొచ్చేశాడు. పిల్లలూ అన్నపూర్ణా ఆశ్చర్య పోయారు.

"త్వరగా తయారుకండి. సినిమా టిక్కెట్లు తెచ్చాను. సినిమా చూసి హోటల్లో భోజనం చేసి ఇంటికొద్దాం హరియప్'' అన్నాడు.

అందరూ అలాగే నిల్చున్నారు నమ్మబుద్ధికాక.

"ఇవిగో పూర్ణా టిక్కెట్లూ'' షర్టు జేబులో టిక్కెట్లు తీసి చూపిస్తూ అన్నాడు.

అంతే అందరూ నిమిషంలో తయారైనారు. సినిమా హాల్లో తన ప్రక్కనే భర్త కూచుని సినిమాని ఎంజాయ్ చెయ్యడం వింతగా కొత్తగా ఆశ్చర్యంగా ఉంది అన్నపూర్ణకి. మధ్యలో తన నడుం చుట్టూ చెయ్యేసి "ఏంటి పూర్ణా సినిమా చూడకుండా ఎక్కడో ఆలోచిస్తున్నావూ'' గుసగుసగా చెవిలో అంటూ నడుంని గట్టిగా నొక్కాడు.

"నిజమేనా అన్పిస్తూంది'' అంది మెల్లగా.

"వంద శాతమూ నిజమే'' పొట్టమీద గిల్లుతూ అన్నాడు.

"పిల్లలు చూస్తారు'' అంటూ కుర్చీ వెనక్కు వాలింది అన్నపూర్ణ. శివానంద్ చెయ్యి తీసేశాడు.


సినిమా అయి, హోటల్‌లో భోజనం చేశాక "పూర్ణా నువ్వు కూడా పిల్లల్తో ఆటోలో వెళ్లి నేనిపుడే ఓ పని చూసుకుని ఓ పావుగంటలో వచ్చేస్తా'' అని వాళ్లని ఆటో ఎక్కించి తను స్కూటరుమీద వెళ్లిపో యాడు. ఎందుకు ఏమిటి అని ప్రశ్నించే అలవా టును పోగొట్టుకున్నారు కనుక మారుమాటాడక ముగ్గురూ ఇంటికి వెళ్లిపోయారు. అరగంట తర్వాత తలుపు తట్టాడు. స్నానం చేసి చాకింటి కాటన్ చీర కట్టుకుని ముడేసిన జడను విప్పుకుంటూ తలుపు తీసిన అన్నపూర్ణను చూస్తూ "ఫ్రెష్‌గా అయ్యావే'' అంటూ నవ్వేడు. అతని చేతిలో ఏవో ప్యాకెట్లు న్నాయి. అందుకోబోయింది. "ఉహూ ఇవ్వను. నే తీసికెళ్తాలే'' అంటూ బెడ్రూమ్‌లోకి వెళ్లిపోయాడు.

తాళాలన్నీ వేసి, పాలు తోడు బెట్టి వంటింటి తలుపేసి పావుగంట తర్వాత బెడ్రూమ్‌లోకి అడుగు బెట్టిన అన్నపూర్ణ పడక గదిలోకొచ్చినా స్వర్గంలోకొ చ్చానా అన్నట్లు ఆశ్చర్యపోయింది. గదంతా గులాబీ వాసన గుబాళించే అగరొత్తుల పరిమళం! పక్క మీద తెల్లని దుప్పటీ దిండులకి తెల్లని గలీబులు పక్కమీద మల్లెలు. తెల్లని లాల్చీ లుంగీలో భర్త మంచం పక్కనే నిలబడి పక్కనే టీపాయ్‌మీద పళ్లూ ఏవో స్వీట్లూ! లైటాపి బెడ్‌లైట్ వెలిగించి తలు పేసి పక్కగా నిలబడి.

"రా పూర్ణా ఆగిపోయావేం'' అంటూ భుజం చుట్టూ చేతులు వేసి మంచం దగ్గరకు తెచ్చాడు. ఇంకా ఆశ్చర్యం నుంచీ తేరుకోని అన్నపూర్ణ జడలో మూడు మూరల మల్లెపూలు దూర్చాడు. ఒక్కసా రిగా అన్నపూర్ణ ఒళ్లు జలదరించింది.

అన్నపూర్ణ ఇంకా ఆశ్చర్యం నుంచీ తేరుకోక ముందే "ఇదిగో నీకు కలాకండ ఇష్టం కదూ తిను'' అని నోటికి చిన్న ముక్క ఇచ్చాడు. అప్రయత్నంగా తింది.


"ఏంటి రా పూర్ణా ఆశ్చర్యపో తున్నావూ? ఈ రోజు మన పెళ్లి రోజు మర్చిపో యావా?'' లాల నగా అంటూ ఆమెను వెనక్కు పడుకోబెట్టాడు. 'హు మనిద్దరం భార్యాభర్తలమని




## స్లిమ్మింగ్ డైట్

అధిక బరువును తగ్గించుకో వటం కోసం చాలామంది డైటింగ్ చేస్తూ ఉంటారు. అయితే ఆహారంలో పూర్తిగా నివారించవలసిన పదార్థాల గురించి తెలుసుకుని డైట్ చేస్తే ఫలితం త్వరగా తేలికగా సాధ్యపడుతుంది. మనం తీసుకునే ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, శరీరంలోని కాలేయం, కండరాలలో నిల్వ ఉంటూ వాటితో పాటు నీటిని నిల్వ ఉంచి శారీరక బరువును పెంచుతాయి. ఒక గ్రాము కార్బోహైడ్రేటు మూడుగ్రాముల నీటిని తనతో నిల్వ చేస్తుంది. కాబట్టి కార్బో హైడ్రేట్లను ఆహారం నుండి మినహాయించి రోజుకో 'మల్టీ విటమిన్' టాబ్లెట్ వేసు కుంటూ రెండులీటర్లనీరు త్రాగుతూ కనీసం అతితక్కువ పరిమాణంలో ఉండే లోకార్బోహైడ్రేట్ ఆహా రాన్ని తీసుకొనగలిగితే తేలికగా అధిక బరువును తగ్గించుకో వచ్చు అని సలహా ఇస్తున్నారు వైద్యులు.

– కవిత





## మాంత్రికురాలు

కొంతమంది తారల్ని చూస్తే సర్వస్వం మరచిపోతారు జనం. అలాంటి అరుదైన తారగా ఇప్పుడు బాలీవుడ్‌ని ఊపేస్తోంది నేహా ధుపియా. జిస్మ్, ఖయామత్ చిత్రాలు చూసి నావారెవ్వరూ ఆమె నటనని, హొయల్ని మరచిపోలేరు. అందుకే ఆమె ఇప్పుడు బాలీవుడ్‌లో మరపురాని తారగా మారిపోయింది. ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచే శక్తి తనకుందని ప్రగాఢంగా విశ్వసించే ఈ భామ గత ఏడాది మిస్ ఇండియాగా ఎంపికైంది. మోడలింగ్ రంగంలో మెరుపులు మెరిపించి ఆ తరువాత బాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించడం ఈమ ధ్యకాలంలో ఎక్కువైపోయింది. అన్నట్టు నేహా చేతిలో ఇప్పుడు అనేక ప్రాజెక్టులున్నాయి. ప్రేక్షకుల్ని ఎలా అలరించాలో బాగా తెలిసిన నేహాకి బాలీవుడ్‌లో మంచి అవకాశాలే ఉంటాయంటున్నారు. మంత్రం తెలిసిన మాంత్రికురాలికి అంతా దాసోహమనాల్సిందే కదా!

మర్చిపోయి మూడేళ్ల పైన అయ్యింది పెళ్లి రోజు గుర్తుంటుందా' అనుకుంది. "ఏంటి రా నువ్వూ ఇంకా నువ్వు ఆశ్చర్యం నుంచీ తేరుకోలేదా" అంటూ ఆమెను పూర్తిగా ఆక్రమించుకున్నాడు. మూడేళ్లుగా దూరంగా ఉన్న శివానంద్ లాలనగా మాట్లాడి అంత దగ్గరవ్వడం లోపల్లోపల ఆనందంగా ఉన్నా ఇది శాశ్వతమా తాత్కాలికమా అన్న సందిగ్ధంలో ఉండి సహకరించలేక పోతూంటే..

"ఏంటి పూర్ణా... ఇన్నేళ్లయ్యాకా ఇపుడిలా ముద్దుకు పోతావేంటి ఈ రోజు ఎంతో ఆనందంతో నా లక్ష్యాలన్నీ చేరుకున్న తృప్తితో నీకు దగ్గరవ్వాలని ఆశించి ఇవన్నీ చేస్తుంటే నువ్వేంటి ఇలా మొగ్గలా!" గుసగుసగా అంటూ ఆమె బుగ్గని కొరికాడు. దాంతో ఆమె స్పృహలోకొచ్చి ఇది నిజమే అని నిర్ధారించుకున్నాకా తన రెండు చేతులతో అతన్ని చుట్టేసింది ఆ క్షణం ఎక్కడ జారిపోతుందో అని ఆ క్షణాన్ని భద్రపరచుకోవాలనీ.


"పిచ్చీ ఇంత ఆరాటం తపనా దాచుకుని ఇన్నాళ్లూ దూరంగా ఎలా ఉండగలిగారండీ" గోముగా అతని చెంపకు తన చెంపను రాస్తూ అడిగింది అన్నపూర్ణ.

చిన్నగా మూల్గుతూ ఆమెను మరింత వాటేస్కున్నాడు తప్ప జవాబివ్వలేదు శివానంద్.

"ఉండండి తెల్లారినట్టుంది పిల్లలు లేస్తే బాగోదు. అప్పుడే అయిదైంది" అంటూ శివానంద్‌ను పక్కకు నెట్టి గబగబా చీరచుట్టుకుని జుట్టు ముడేస్కుని బాత్రూంలోకి పరుగుపెట్టింది అన్నపూర్ణ. తలారా స్నానం చేసి వచ్చి కాఫీ చేసి తెచ్చి "ఏవండీ కాఫీ తాగి పడుకోండి ఈ రోజు సెలవు పెట్టి హాయిగా రెస్టు తీసుకుందురుగానీ" అంటూ అటు తిరిగి పడుకున్న అతన్ని కుదిపింది. ఆ కుదుపుకి ఒత్తిగిలి పడుకున్నవాడు వెల్లకిలా అయ్యాడు.

"ఏవండీ...కాఫీ" అతని గుండెపై చేత్తో రాస్తూ లేపింది. శివానంద్ లేవలేదు. కాఫీ టీపాయ్ మీద పెట్టి వచ్చి "ఏవండీ...ఏవండీ" అంటూ కుదిపింది. శివానంద్ లేవలేదు.

"ఒరే సందీప్ సవితా మీ నాన్నగారు లేవటం లేదు రండిరా" అంటూ గుమ్మంలోంచే కేక పెట్టింది.




పిల్లలిద్దరూ వచ్చి "నాన్నా నాన్నా' అంటూ కుదిపారు. శివానంద్ లేవలేదు. సందీప్ గుండె దగ్గర చెవి పెట్టి ముక్కు దగ్గర వేలు పెట్టి చూశాడు. గుండె చప్పుడు, ఊపిరి రాకపోవడం చూసి ముఖం బేలగా పెట్టేశాడు.

"ఏమైందిరా నాన్నకీ..." దాదాపు అర్థమైనట్లు ఏడ్పు గొంతుతో అడిగింది అన్నపూర్ణ.

"డాక్టరుగార్కి ఫోన్ చేస్తానుండమ్మా" అని కన్నీళ్లు కారుస్తూనే వెళ్లి వాళ్ల ఫ్యామిలీ డాక్టరుకు ఫోన్ చేశాడు సందీప్.

డాక్టరొచ్చి పరీక్ష చేసి చనిపోయి అప్పుడే అర గంటైందని చెప్పి వెళ్లిపోయాడు.దిక్కు తోచని పక్షిలా అన్నపూర్ణ నేలకూలింది. సవిత తండ్రి శరీరం మీద పడి ఏడుస్తోంది. సందీప్ బంధువులందరికీ ఫోన్ చేశాడు. మధ్యాహ్నం పన్నెండు లోపు అంత్యక్రియలు పూర్తయిపోయాయి. అన్నపూర్ణ తెలివిలోకి వచ్చినా ఇంకా ముందురోజు రాత్రి భర్తతో పంచుకున్న క్షణాలే ఆ సంఘటనలే ఆమె బుర్రలో వెంటాడుతున్నాయి. ఎలా జరిగిందిది? 'నిన్న అంత బాగా ఆనందంగా ఉన్నవారు ఇవాళ తెల్లారిందాకా బాగున్నవారు ఇంతలో ఏమైంది? ఎందుకిలా జరిగింది? నాకు దగ్గరయ్యేరని ఆనందించే లోపలే ఎత్తుకు పోయాడా భగవంతుడు" అంటూ ఘొల్లు ఘొల్లున ఏడ్చింది. ఆమెను ఆపడం ఎవరి తరమూ కాలేదు. రెండ్రోజులైంది. చుట్టాలందరూ పదకొండో రోజున వస్తామంటూ వెళ్లిపోవడంతో ఇల్లంతా నిశ్శబ్ధంగా తయారైంది.

పదిన్నర గంటలపుడు శశిరేఖ వచ్చింది. ఇల్లంతా నిశ్శబ్దంగా కళావిహీనంగా ఉన్నట్లనిపించింది. హాల్లో గోడ మీద శివానంద్ ఫోటో నవ్వుతూ పలకరిస్తున్నట్లనిపించింది. గుండెలో కలచివేసినట్లయింది శశిరేఖకి. ప్రశ్నార్థకంగా చూస్తూన్న అన్నపూర్ణను చూసి "నా పేరు శశిరేఖ. మీకు తెలిసే ఉంటుంది. శివానంద్‌గారు..." అంటూ చెప్తోన్న ఆమెను మధ్యలోనే ఆపి "తెలుసు. ఎందుకొచ్చావిక్కడికి? వెళ్లు. నీ వల్లనే ఆయన నాక్కాకుండా పోయారు. సుఖం శాంతీ ఈ ఇంటికి దూరమయ్యాయి. మేం దిక్కు లేని పక్షులమయ్యాం. ఇదంతా చూసి ఆనందించడానికి వచ్చావా? వెళ్లిపో...నీ ముఖం నాకు చూపకు" అంటూ ముఖాన్ని చేతుల్లో పెట్టుకుని ఏడుస్తూంటే.

"మీరు పొరబడ్డారు. అపార్థం చేసుకున్నారు. ప్లీజ్ నేను చెప్పేది వినండి. ఆయన తదనంతరం మీకు అప్పచెప్పమన్నవి, మీ పేర్న రెండు లక్షల ఫిక్స్‌డ్ బాండు, దానిమీద వడ్డీ పడ్తోన్న పాస్ బుక్కూ, మీ పిల్లలిద్దరి పేర చెరి రెండు లక్షలూ, వాటికి వడ్డీ పడ్తోన్న పాస్ బుక్‌లు ఆయన రాసి కవర్‌లో పెట్టి సీల్ చేసి మీకిమ్మన్న ఈ ఉత్తరం ఇవన్నీ నా బాధ్యతగా ఇస్తున్నాను. నన్ను చెడ్డ చేసినా పర్లేదు. చనిపోయిన ఆయనను చెడ్డవారుగా ముద్ర వేయకండి దయచేసి" అంటూ ఓ పాలిథిన్ కవర్ లోంచీ పాస్‌బుక్‌లూ బాండ్ల సీల్డ్ కవరూ తీసి చూపించి మంచంపై పెట్టింది.

"ఏంటిది? ఏంటిదంతా? ఆయన ఉత్తరం

రాసారా తన తదనంతరం ఇమ్మన్నారా? ఎందుకు?'' అంటూ సీల్డ్ కవరు విప్పింది అన్నపూర్ణ వణుకుతున్న చేతులతో.

పిచ్చి అన్నపూర్ణా!

నేన్నీకు దూరం ఎలా అవుతాననుకున్నావు? నా ఇరవై అయిదవ ఏటి నుంచీ ఇప్పటిదాకా నన్ను కాచుకున్నావు. నా ఆలనా పాలనా చూశావు. నా పిల్లలకి చక్కని తల్లివై, నాకు అనుకూలమైన భార్యవై సేవలు చేశావు. సాకేవు. మానసికంగా నీకెప్పుడూ దూరం కాను.

మూడేళ్ల క్రితం ఆఫీసులో ఉన్నట్లుండి నా గుండె పట్టేసినట్లయింది. ఆ తర్వాత వారం రోజులకు ఒకసారి మళ్లీ ఇంట్లో రాత్రి అలాగే పట్టేస్తే గుండెకు సంబంధించిందేమోనని కార్డియాలజిస్ట్ వద్దకు వెళ్లాను. వాళ్లు అంతా చెక్ చేసి టెస్ట్‌లన్నీ అయ్యాకా డాక్టరుగారు చెప్పారు డెబ్భై అయిదు శాతం నా గుండెలో కవాటాలు మూసుకుపోయాయని. మూడు నాలుగేళ్లలో నా ఆయుష్షు తీరిపోతుందనీ. కానీ ఆపరేషన్‌కి లక్షలు ఖర్చు పెట్టే పరిస్థితుల్లో మనమెక్కడ ఉన్నాం. ఇల్లు కూడా పి.ఎఫ్.లోన్ పెట్టి కట్టాం. ఇంకే లోన్‌లు పెట్టే అవకాశమూ లేదు. ఉన్న ఇల్లు అమ్మి ఆపరేషన్ చేయించుకుంటే ఆనక నీడలేని వాళ్లమవుతాం. ఇవన్నీ ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నాను నేను. ఒకవేళ నా ఆయుష్షు తీరి నే చచ్చిపోతే మీరెలా బ్రతుకుతారు. చక్కటి ఇంట్లో అన్ని సౌకర్యాలతో హాయిగా ఉంటున్న మీరు అకస్మాత్తుగా వాటికి దూరమైతే ఎలా బ్రతుకుతారు అని తలచుకుంటే నా గుండె కలుక్కుమనేది. అందుకే మీరు, మీరంతా క్షేమంగా ఉండాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇంకా నాకు మూడేళ్లు ఆయుష్షు ఉండొచ్చని డాక్టరు అన్నారు కనుక మిమ్మల్నందర్నీ చాలా అసౌకర్యానికి గురిచేసి డబ్బు మిగిల్చి అదీ, ప్రైవేటు కాంట్రాక్ట్‌లు తీసుకుని ఆ డబ్బూ అన్నీ మీ ముగ్గురి పేర ఫిక్స్‌డ్ చేయడానికి బాంకులో దాచేవాడిని. అన్నట్లు ఈ శశిరేఖ గారు బ్యాంక్‌లో కాషియర్. పాపం భర్త లేడు. పదో తరగతి చదివిన కుర్రాడు. ఆ బాబుకి ట్యూషన్ చెప్పడానికే వాళ్లింటికి వెళ్లేవాడిని. ఆమె చాలా ఉత్తమురాలు. ఆమె వద్దనే ఇవన్నీ దాచాను మీకిమ్మని చెప్పి. నా పి.ఎఫ్., గ్రాట్యుటీ అన్నీ మనం చేసిన ఇంటి అప్పుకే సరిపోతాయి. నే హఠాత్తుగా పోయి మిమ్మల్ని దిక్కులేని పక్షులుగా అనాథలుగా రోడ్డున పడేయడం ఇష్టం లేక ముందుచూపుతో ఇలా చేశాను. నీకు నా ఎల్.ఐ.సీ. డబ్బు వస్తుంది. నా ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది. నాకింకా పదేళ్ల పైబడి సర్వీసుంది. కనుక మన బాబుకి నా డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వస్తుంది. పిల్లల పేర వేసిన డబ్బు మీద వడ్డీతో దాని చదువూ, ఆ డబ్బుతో ఆనక దాని పెళ్లి అయిపోతాయి. ఇక నీకు నిశ్చింతగా ఉంటుంది. సందీప్ ఆనక నిన్ను చూసుకోకపోయినా నీకే లోటూ లేకుండా నా ఫ్యామిలీ పెన్షన్, ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వడ్డీ, ఎల్.ఐ.సీ. డబ్బు బ్యాంక్‌లో వేస్తే ఆ వడ్డీ వీటన్నింటితో నీ జీవితం హాయిగా తడుముకోకుండా వెళ్తుంది. ఇల్లు నీ తదనంతరం మాత్రమే పిల్లలకు చెందేలా వీలు రాసి లాయర్ సుకుమార్ వద్ద ఉంచాను. వెళ్లి తీసుకో!

పిచ్చి అన్నపూర్ణా నీకు దూరంగా ఉండడం చేతగాకనే నిన్ను విసుక్కున్నాను. దానికి నీ అభిమానం ఎంత దెబ్బతిందో నాకు తెలుసు. అయినా నిస్సహాయుడ్ని. దాంపత్య సుఖానికి దూరంగా ఉండమన్నారు డాక్టరు గారు. గుండెకి ఒత్తిడి ఎక్కువై మృత్యువుకి దగ్గరవుతానన్నారు. నేను చనిపోయేలోగా మీకు చేయాల్సిన ఈ ఏర్పాట్లుచేయాలనీ, నా ఆయుష్షు తగ్గకుండా ఉండాలనీ ఆ బ్రతికే మూడేళ్లలో నేననుకున్నవన్నీ సక్రమంగా అవుతాయనీ తలచి నీకు దూరంగా ఉన్నాను. అలా ఉండి ప్రతీ రాత్రీ ఎంతగా దుఃఖించానో నీకు తెలీదు. అందుకు నన్ను క్షమించు. ఇదంతా మీరు క్షేమంగా ఉండాలని చేశాను.

శశిరేఖ ఉత్తమురాలు. ఆమెనో మంచి స్నేహితురాలిగా భావించి ఆమెను నమ్మి ఇవన్నీ అప్పగించాను. పూర్ణా. నీ ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం జాగ్రత్త. నేను చనిపోయినా నా ఆత్మ మీ చుట్టూతా తిరుగుతూనే ఉంటుంది. ఆనందంగా హాయిగా కాలం గడుపు. అలా నువ్వుండకపోతే నా మీద ఒట్టే.

ఉంటాన్మరి

ఎల్లపుడూ నీ శివా!

“ఏవండీ ఎంత పనిచేశారండీ ఇంతగా ప్రేమించిన భార్యకే మీ అనారోగ్యం సంగతి చెప్పలేదా? ఎన్నిసార్లు తిట్టుకున్నాను. ఎన్నిసార్లు అరిపించాను. అయ్యో నేనెంత పాపాత్మురాల్ని. ఆయన మనసును ప్రశాంతంగా ఉంచలేకపోయాను. నేనెందుకు బ్రతికున్నాను. అయ్యో సందీప్, సవితా రండర్రా మీ నాన్న బాధ్యత చూడండీ మనం క్షేమంగా ఉండాలని ఆయన అనంత లోకాలకెళ్లిపోయారో'' అంటూ కూలబడింది. పిల్లలొచ్చి ఆమెను కూర్చోపెట్టారు. అప్పుడు గుర్తొచ్చింది అన్నపూర్ణకు “అమ్మా శశిరేఖా నన్ను క్షమించమ్మా'' అంటూ గుమ్మం వైపు చూసింది. శివానంద్ రాసిన లేఖను సాంతం అన్నపూర్ణ చదివే దాకా ఆగి చదవడమైందని తెలుసుకున్నాకా ఆమె బైటికి దారితీసింది. అన్నపూర్ణ ఆమెను క్షమాపణలడిగే లోపే గేటు దాటింది శశిరేఖ.

★



## సన్మానం

ఇద్దరు ఫ్రెండ్స్ వెళ్తూ వెళ్తూ ఓ సన్మాన సభ చూసారు. ఎవరికో సన్మానం జరుగుతోంది.

''బాబూ! ఎవరికి సన్మానం జరుగుతోంది?'' అడిగాడు అక్కడున్న ఒకతన్ని.

''మృత్యుంజయమ్మ అని ఓ ఇల్లాలు. రెండు సీరియల్స్ వరుసగా మొదలు నుంచి ముగింపువరకూ చూసిందట. అందుకని...'' చెప్పాడు అతను.

## మరీ పెరిగింది

''మీరీ మధ్య మరీ సెక్సీగా నటిస్తున్నారు. మీ అభిమానులు అభిమానాన్ని చంపుకోరా?'' అడిగాడు విలేకరి హీరోయిన్ నుండి వ్యాంప్‌గా మారిన సినీతార దాశిని.

''అలా నటిస్తున్నప్పటి నుంచీ నా అభిమానుల సంఖ్య మరీ పెరిగింది'' చెప్పింది శాంతంగా సినీ తార దాశి.

–కె. రాజేశ్వరి (విజయవాడ)



